**Prof (Dr) Vikas Bhatia executive director AIIMS Bibinagar has conveyed Sankranti Greetings to the People of Telangana**

# తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

వార్తాలోకం, ప్రతినిధి, బీబీనగర్: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో పేదల దేవాలయం ఎయిమ్స్ ఆస్పత్రి. ఇక్కడకు వైద్యం చేయించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి పేదలు వస్తారు. అలాంటి వారికి మెరుగైన వైద్యం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది బీబీనగర్ ఎయిమ్స్. వైద్యో నారాయణ హరి అంటారు.




వైద్యుడిని దేవుడితో సమానంగా భావిస్తారు. అలాంటి దేవాలయంలో పేరొందిన డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడారు. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా ఆధ్వర్యంలో వైద్యంలో సరికొత్త విప్లవాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్ని స్తున్నారు. ప్రజల వద్దకే పాలన అనే విధంగా పేదల వద్దకే వైద్యం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇలాంటి డాక్టర్ బీబీనగర్ ఎయిమ్స్ కు రావడం పేదలు వరంలాగా భావిస్తున్నారు. అందుకే అందరూ ఎయిమ్స్ డైరెక్టర్ ను పేదల దేవుడిగా భావిస్తారు.పేదల క్షేమం కోసం ఆలోచించే వికాస్ భాటియా తెలంగాణ ప్రజలకు సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను అందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.